బంగారు తెలంగాణలో

# చలన చిత్రం



వారాల ఆనంద్

బంగారు తెలంగాణలో

# చలన చిత్రం

సినిమా వ్యాసాలు



వారాల ఆనంద్

ప్రోజ్ పొయెట్రీ ఫోరమ్

వేములవాడ-కరీంనగర్-హైదరాబాద్

Bangaru Telangana lo

**CHALANA CHITRAM**

Cinema Article

**Varala Anand**

First Published : 21st Aug. 2014

@ **Varala Indira Rani**

Cover Painting

**Anvesh Varala**

Back Cover

**Rela Varala**

DTP & Printing at :
Rela Graphics, Karimnagar.

Published by

Prose Poetry Forum

Vemulawada, Karimnagar, Hyderabad.

Copies available at

Indira
H.No. 8-4-841,
Hanuman Nagar,
Karimnagar,
Telangana.
Cell : 9440501281.

All Leading Book Sellers

**Rs. 60/-**

# లోపలి పేజీల్లో......


| | |
|---|---|
| మనకూ ఒక సంస్కృతిక విధానం | 1-3 |
| బంగారు తెలంగాణలో మన వెండితెర | 4-7 |
| సీమాంధ్ర 'చెర'లో తెలుగు సినిమా | 8-11 |
| సినీరంగానికి తెలంగాణపై కోపమెందుకు? | 12-15 |
| తెలంగాణ డిజిటల్ సినిమా | 16-18 |
| మేమింతే....! అన్నింటికీ దూరం | 19-20 |
| శతమానం భవతి | 23-26 |
| ఎదుగుతున్న షార్ట్ ఫిలిం | 27-31 |
| కొత్త సాహితీ ఒరవడి విజువల్ బుక్ | 32-34 |
| కథనం | 35-38 |
| రోడ్ మూవీస్ | 39-42 |
| లాస్ట్ రీల్ | 43-45 |
| పొలిటికల్ సినిమా | 46-49 |
| బ్యాన్ స్క్రీన్ | 50-54 |
| ఊహా చిత్రాలు | 55-57 |
| కొన్ని కళలూ మరిన్ని కన్నీళ్లూ | 58-60 |

# మనకూ ఒక సంస్కృతిక విధానం

అరవై ఏళ్ల ఆకాంక్ష దశాబ్ద కాలం అవిశ్రాంత పోరాటం తర్వాత మన రాష్ట్రం మనకు సిద్ధించింది. ఇప్పుడు బంగారు తెలంగాణ నిర్మాణం ప్రారంభమైంది. పోరాటయోధుడే పాలకుడైన వేళ భవిష్యత్తు బంగారంలా ఉంటుందన్నది అక్షర సత్యం. లెనిన్, మావో, నెహ్రూ ఇలా ప్రపంచ వ్యాప్తంగా పోరాటాలు చేసి పాలకులైన గొప్ప నాయకులకు చేరువగా కేసీఆర్ నిలబడ్డారు. 'మన రాష్ట్రం–మన ప్రణాళిక' అంటూ అన్ని రంగాల్లో ఉత్తమమైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. సరిగ్గా ఇదే స్థితి 1947 తర్వాత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన నెహ్రూ కూడా ఎదుర్కొన్నారు. వందలాది సంవత్సరాలు పరాయి పాలనలో ఉండి స్వాతంత్ర్యాన్ని సాధించిన భారత దేశానికి నవ వసంతాన్ని అందించేందుకు నెహ్రూ ప్రాధాన్యాలు ప్రణాళికలు రూపొందించారు. అలీన విధానంతో పాటు అన్ని రంగాలపై దృష్టి సారించారు. సరిగ్గా అదే స్థితిలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విస్తృతంగా వేగంగా ఆలోచిస్తూ... ఆచరణలో పెడుతూ ముందుకు సాగుతున్నారు.

ఆ రోజు నెహ్రూకు ఒక ఆలోచన తట్టింది. వేలాది సంవత్సరాల సంస్కృతికి నిలయమైన భారతదేశంలోని భాషలకు, కళలకు, సినిమాలకు ఒక స్పష్టమైన కల్చరల్ పాలసీ ఉండాలి కదా. ఏ దేశానికి అయినా ఏ భాషకైనా, కళల కైనా స్పష్టమైన సాంస్కృతిక ప్రణాళిక లేకుంటే కళలు అభివృద్ధి చెందడం సాధ్యం కాదు. పైగా అవి ఒక క్రమపద్ధతిలో ఎదగడానికి వీలు కాదు అన్న విషయాన్ని ఆలోచించిన నెహ్రూ మొహతా కమిటీ వేశారు. సాహిత్యం, సంస్కృతి, నాటకం, సినిమా తదితర రంగాలపైన ప్రణాళికలను రూపొందించమని నిర్దేశించారు. అప్పుడు ఆ కమిటీ ఇచ్చిన సూచనల మేరకు సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా లాంటి జాతీయ సాంస్కృతిక సంస్థల్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాదు కమిటీ భవిష్యత్తులో సినిమా ప్రాధాన్యాన్ని గమనించి సినిమా రంగ అభివృద్ధికి కూడా ఫిలిం పాలసీని సూచించింది. కమిటీ సూచనల మేరకు

ఔత్సాహికులైన చిత్ర నిర్మాతలకు, దర్శకులకు ఆర్థిక సాయం అందించేందుకు బాంబే కేంద్రంగా నేషనల్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, చిత్రసీమకు చెందిన అన్ని రంగాల్లో డైరెక్షన్, ఫోటోగ్రఫీ, నటనలో శిక్షణ ఇచ్చేందుకు పూనాలోని ఫిలిం ఇనిస్టిట్యూట్, ప్రపంచ వ్యాప్త సినిమాల్ని నిక్షిప్తం చేసే ఫిలిం అర్కైవ్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలా సంస్కృతి కళా రంగాల ప్రోత్సాహం కోసం నెహ్రూ అనేక సంస్థల్ని ఏర్పాటు చేసి కళా రంగానికి ఊతం ఇచ్చారు.

సరిగ్గా మన తెలంగాణ రాష్ట్రం కూడా తెలంగాణ సాంస్కృతిక పాలసీని రూపొందించు కోవాల్సిన అవసరంలో పడింది. తెలంగాణ జీవితం విలక్షణమైంది. తెలంగాణ సంస్కృతి విశాలమైంది. తెలంగాణ కళలు విస్తారమైనవి. తెలంగాణ సాహిత్యం విశిష్ట మైంది. అలాగే తెలంగాణ సినిమా కూడా రూపుదిద్దుకోవాల్సి ఉన్నది. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు పోషించిన పాత్ర అనితరసాధ్యమైంది. తెలంగాణ సమాజాన్ని ఏకతాటిపైకి తేవడంలో వారి పాత్ర ఎంతో శ్లాఘనీయమైంది. అందుకే సరిగ్గా ఇప్పుడే తెలంగాణ సాహిత్యాన్ని, కళల్ని ప్రణాళికాబద్ధంగా గుర్తించడం ప్రోత్సహించడం భావితరాల వారికి భద్రపరచడం జరగాల్సి ఉన్నది. ఇదంతా మన రాష్ట్రానికి కల్చరల్ పాలసీ ఉన్నప్పుడే సాధ్యమౌతుంది. లేకుంటే ఎక్కడికక్కడే ప్రోత్సాహకాలు ఇవ్వడం, అవార్డులు ఏర్పాటు చేయడంతోనే సరిపోతుంది.

అందుకే తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టుగానే సాంస్కృతికంగా పాలసీని ఏర్పాటు చేయాలి. దానికి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని వేసి తీసుకోవాల్సిన చర్యలపైన ప్రణాళిక సిద్ధం చేయాలి. కేవీ రమణాచారి, నారదాసు లక్షణరావు, దేశపతి శ్రీనివాస్, నందిని సిద్దారెడ్డి, జింబో, తుమ్మేటి రఘోత్తమరెడ్డి ఇంకా వివిధ విశ్వవిద్యా లయాల్లోని నిష్ణాతులతో సమగ్ర సాంస్కృతిక ప్రణాళికను ఏర్పాటు చేయాలి. తెలుగు విశ్వ విద్యాలయం పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న స్థితిలో ఒక్కో ఇటుక పేర్చినట్టు కళల్ని సాహిత్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నది. అకాడమీల ఏర్పాటు, కళారూపాల, మ్యాపింగ్, కళాకారుల డైరెక్టరీ, వివిధ శిక్షణా సంస్థలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉన్నది. అట్టడుగున పడివున్న కళల్ని కళాకారుల్ని వెలికితీసే ప్రక్రియ కూడా చేపట్టాల్సి ఉంది. కల్చరల్ మ్యూజియం ఏర్పాటు కావాల్సి ఉన్నది.

ఇక సినిమా రంగానికి వస్తే దశాబ్దాలుగా అది తెలంగాణకు పరాయిగానే ఉండిపో యింది. పేరుకు తెలుగు సినిమా అయినా అది పక్కా ఆంధ్ర సినిమాగానే ఎదిగింది. మద్రాస్ నుంచి సినిమా రంగం హైదరాబాద్‌కు తరలి వచ్చినప్పుడు ఆయా కాలాల్నాటి రాష్ట్ర ప్రభుత్వాలు తెలుగు సినిమాకు అనేక ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాయి. కానీ విషాదమేమంటే ఆ ప్రోత్సాహకాలు సినిమా రంగానికి కాకుండా సినిమా వాళ్లకు చెందాయి. స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు ఇలా అనేకమైన వాటి కోసం ఎకరాల కొద్దీ స్థలాలు,

సబ్సిడీలు పొంది సినిమా వాళ్లు మూడు స్టూడియోలు, ఆరు సినిమాలుగా ఎదిగిపోయారు. కానీ సినిమా రంగానికి సంబంధించి మౌలిక అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, సినిమావాళ్లు మరిచిపోయారు. సినిమాకు సామాజిక, సాంస్కృతిక బాధ్యతలేని శుద్ధ వ్యాపార రంగంగా మార్చేశారు.

నిజానికి సినిమా అత్యంత ప్రభావవంతమమైన మాధ్యమం. ఇవాళ తెలంగాణ సినిమా గురించి అందరూ మాట్లాడుతున్నారు. కానీ మౌలికంగా తెలంగాణ సినిమా రూపుదిద్దుకోవాలంటే నిర్మాణం, పంపిణీ ప్రదర్శన రంగాల్ని మెరుగుపర్చాలి. ప్రభుత్వం ఈ దిశలో కృషి చేయాలి. తెలంగాణ సినిమా రోల్‌మోడల్–అంతర్జాతీయ సినిమా కావాలిగానీ మరో తెలుగు సినిమా కాకూడదు. మనదైన తెలంగాణ సినిమాను రూపొందించే క్రమంలో ఫిలిం పాలసీని కూడా రూపొందించాలి. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన కార్యక్రమాల్ని పరిశీలించి తెలంగాణ సినిమాకు దశాదిశను సూచించాలి. కేరళలో ప్రత్యామ్నాయ మళయాళీ సినిమాను ఏర్పాటు చేసేందుకు 'చలనచిత్ర అకాడమీ'ని స్థాపించారు. అకాడమీ సినిమా రంగానికి సంబంధించి ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నది. కేరళలో అర్థవంతమైన సినిమాకు అంతర్జాతీయ సినిమాకు వేదికను కల్పిస్తూ కేరళ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచ స్థాయిలో ఆ ఉత్సవానికి గౌరవం ఉంది. కేవలం త్రివేండ్రంలో ఎటా నిర్వహించడమే కాకుండా జిల్లా కేంద్రాల్లో కూడా అంతర్జాతీయ చిత్రోత్సవాలు, బాలల చిత్రోత్సవాలు ఏర్పాటు చేస్తుంది. దాంతో కేరళ రాష్ట్రం మొత్తం ఉత్తమ సినిమా వాతావరణం నెలకొంది. వ్యాపార రంగానికి సమాంతరంగా అభిరుచి కలిగిన సినిమాకు గొప్ప ప్రోత్సాహం లభిస్తోంది. ఇంకా చలన చిత్ర అకాడమీ జిల్లా కేంద్రాల్లో ఫిలిం క్లబ్‌లను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా మంచి చిత్రాల ప్రదర్శన వాటిపై చర్చలు నిర్వహిస్తున్నది. ఇంకా ఔత్సాహికులైన యువతీ, యువకులకు శిక్షణ కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తున్నది. షార్ట్ ఫిలింలు నిర్మించే వారికి అకాడమీ ఇతోధిక ప్రోత్సాహమిస్తున్నది. విజయవంతంమైన కేరళ చలన చిత్ర అకాడమీ తరహాలో కర్ణాటక ప్రభుత్వం కూడా కర్ణాటక చలన చిత్ర అకాడమీని స్థాపించి గొప్ప సేవలు అందిస్తున్నది. ఇక బెంగాల్ ప్రభుత్వం నందన్ కాంప్లెక్స్ లాంటి నిర్మాణలు చేపట్టి ప్రపంచ సినిమాను ప్రేక్షకుల ముందుకు తెస్తున్నది. ఔత్సాహికులైన నిర్మాతలు దర్శకులకు ఆర్థికంగా, అవార్డుల పరంగా సహాయం చేస్తున్నాయి. కేరళ, కర్ణాటక, బెంగాల్ రాష్ట్రాల తరహాలోనే తెలంగాణ ప్రభుత్వం సమగ్రమైన ఫిలిం పాలసీతో ఫిలిం అకాడమీ స్థాపించి తెలంగాణ సినిమాను రూపుదిద్దాల్సి ఉన్నది. హైదరాబాద్ ఫిలిం ఫెస్టివల్, తెలంగాణ ఫిలిం అర్కైవ్స్, తెలంగాణ ఫిలిం ఇనిస్టిట్యూట్, తెలంగాణ ఫిలిం క్లబ్స్ ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కృషి చేస్తుందని ఆశిద్దాం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bangaru+Telanganalo+Chalana+Chitram**

* * *